


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 36 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 18 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 34 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 16 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# మీరంతా అత్యుత్తమ సేవలందించాలి





- యువ వైద్యులు మారుమూల ప్రాంతాల్లో సేవలు అందించాలి
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మంగళగిరి ఎయిమ్స్ దేశంలోనే నెంబర్ 1గా ఎదగాలన్న సీఎం చంద్రబాబు
- ఘనంగా తొలి స్నాతకోత్సవం
- గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి
- మంగళగిరి ఎయిమ్స్‌కు వారే బ్రాండ్ అంబాసిడర్లు

**గుంటూరు**

మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. "పానకాల స్వామికి నా ప్రార్ధన.. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు" అని తెలిపారు. యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలు అందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అత్యాధునిక సేవలు అందిస్తున్న ఎయిమ్స్‌కు అన్ని రకాలుగా అండగా ఉంటామన్న సీఎం చంద్రబాబు, సంస్థ దేశంలోనే నెంబర్ -1గా ఉండాలని ఆకాంక్షించారు. అందుకు ఎయిమ్స్ సిబ్బంది కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రాష్ట్రపతి - మిగతా3లో



## ఈ నెల 19న కాంగ్రెస్ ఎంపీలతో రాహుల్‌గాంధీ భేటీ

- పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ
- వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంటులో అనుసరించాల్సిన విధానంపై చర్చ
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాజ్యాంగంపై చర్చ




## జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు

- సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి
- జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు..
- సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి
- బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించగా అనుకూలంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు
- ఆ ప్రతిపాదనపై ఓటింగ్ నిర్వహించగా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు

# మరో గోడౌన్‌పై అనుమానం ఉంది

- మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తాం
- ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారు
- తప్పు చేసిన వాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య
- పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవు
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి**

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహన్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి - మిగతా3లో



## సావర్కర్‌ను కాంగ్రెస్ విమర్శించవద్దు

- బీజేపీ, కాంగ్రెస్‌లకు థాకరే కీలక సూచన
- సావర్కర్ కు భారతరత్న ఇవ్వాలన్న థాకరే
- నెహ్రూను బీజేపీ విమర్శించవద్దని హితవు

# విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి

- నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి: మదన్ మోహన్
- లోకేశ్‌ను కలిసిన శాంతి భర్త మోహన్
- తన భార్యను లోబరుచుకుని విజయసాయి భూములు కొల్లగొట్టారన్న మోహన్
- తన భార్యతో మగబిడ్డను కన్నారని ఆరోపణ




**అమరావతి**

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర - మిగతా3లో



# ఏ ఒక్కరినీ వదలం

- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- గత ఐదేళ్ల పాలనలో లక్షల టన్నుల బియ్యాన్ని వైసీపీ మాఫియా బొక్కేసింది
- తండ్రి కొడుకులు బందరు యువతను గంజాయి మత్తులో నెట్టారు
- అవినీతి కోసం ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చుడం దుర్మార్గం
- వారం రోజులుగా అజ్ఞాతంలోకి మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబ ఉంది
- వారిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు.


**అమరావతి**

పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కిన ఏ ఒక్కర్నీ వదలబోమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మంగళారం మీడియాతో మాట్లాడుతూ.. నీతులు చెప్పే మాజీ మంత్రి పేర్ని నాని బియ్యం కుంభకోణంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. - మిగతా3లో

# మీరంతా అత్యుత్తమ సేవలందించాలి

-మొదటిపేజీ తరువాయి

ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ముకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా పలువురు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఎయిమ్స్‌కు చేరుకుని మొదటి బ్యాచ్‌గా వైద్య విద్యపూర్తి చేసుకున్న 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి ప్రతాప్‌రావు జాదవ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ యాదవ్, సంధ్యారాణి పాల్గొన్నారు.



### గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

వైద్యవృత్తిలో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యం, వారి సహకారం దేశం అభివృద్ధి చెందిన సమాజంగా మారుతున్నట్లు నిరూపిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము చెప్పారు. యువ వైద్యులు చిత్తశుద్ధితో పనిచేసి దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. యువ వైద్యులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలు అందించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు.

సేవ ద్వారా యువ వైద్యులు కీర్తిప్రతిష్టలు పొందాలని, మన దేశం వైద్య సేవలలో ప్రపంచంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకోవడంలో వీరి పాత్ర మరువలేనిదని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. ఆరోగ్యకరమైన అభివృద్ధి సాధించే దేశం మన అందరి కర్తవ్యం కావాలని పిలుపునిచ్చారు.

దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని.. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్లడించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తొన్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు.

ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ నజీర్ , సీఎం చంద్రబాబు, కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు.

### మంగళగిరి ఎయిమ్స్‌కు వారే బ్రాండ్ అంబాసిడర్లు

తన ప్రసంగంలో ముందుగా మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామికి వేదికపై నుంచి నమస్కారం చేశారు. దేశ ప్రజలందరిపైనా ఎల్లవేళలా పానకాల స్వామి అనుగ్రహం ఉండాలని కోరారు. నరసింహస్వామి క్షేత్రం చెంతన వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులతోపాటు, వారికి బోధించిన అధ్యాపకులు చాలా అదృష్టవంతులని రాష్ట్రపతి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ నుంచి ఎంబీబీఎస్ పట్టాలు పొందిన వైద్య విద్యార్థుల్లో ఎక్కువ మంది యువతులు ఉండటం చాలా సంతోషకంగా ఉందని, మంగళగిరి ఎయిమ్స్‌కు మొదటి బ్యాచ్ విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు అంటూ అందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు.

ఎయిమ్స్ అభివృద్ధికి మరో పది ఎకరాలు: మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సాకారం అందిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అత్యాధునిక సేవలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ దేశంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధి కోసం మరో పది ఎకరాల స్థలం కేటాయిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

మంగళగిరి నియోజకవర్గం నుంచి మంత్రి లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఎయిమ్స్ అభివృద్ధిపై తనకు కూడా చాలా బాధ్యత ఉందని తెలిపారు. పది రూపాయల రుసుంతో ఎయిమ్స్‌లో వైద్య సేవలకు రావొచ్చని, దేశంలోనే ఎయిమ్స్ మొదటి ర్యాంకు సాధించేలా వైద్య విద్యార్థులతోపాటు అధ్యాపకులు ఆ దిశగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాలువతో సన్మానించి, తిరుమల శ్రీవారి మెమెంటోను బహుకరించారు. స్నాతకోత్సవ సందర్భంగా వైద్య విద్యార్థులతోపాటు అధ్యాపకులు మంగళగిరి చేనేత వస్త్రాలపై కలంకారీ ప్రింటింగ్‌తో కూడిన సంప్రదాయ వస్త్రాలతో కనువిందు చేశారు. మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పేలా వస్త్రాలంకరణతోపాటు వేదికపైనా మన తెలుగు రత్నాలంటూ వారి చిత్రపటాలను ప్రదర్శించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ వెళ్లారు.

### గన్నవరం ఎయిర్‌పోర్టులో స్వాగతం..

కాగా.. ఈరోజు ఉదయం న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు స్వాగతం పలికారు. ఆపై గన్నవరం విమానాశ్రయంలో పోలీసుల గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. అనంతరం గన్నవరం విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన మంగళగిరి ఎయిమ్స్‌కు రాష్ట్రపతి, గవర్నర్, సీఎం చేరుకున్నారు.

## విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి..

-మొదటిపేజీ తరువాయి

హెూంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది

-మొదటిపేజీ తరువాయి



వంల్లినవ్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు. గోదాముల్లో స్టాక్స్ తగ్గిందని నవంబర్ 27న మచిలీపట్నం జేఎస్ గోడౌన్స్ చెప్పిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. మూడు వేల బ్యాగుల షార్టేజి కనబడుతుందని చెప్పిందన్నారు. గోదాముల్లో మాయమైన ధాన్యానికి ఎంత విలువైతే అంత డబ్బులు చెల్లిస్తామని పేర్ని నాని సతీమణి జయసుధ లేఖ రాశారని తెలిపారు. పేర్ని నానికి చెందిన రెండో గోడౌన్‌పై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఆయన స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. రూల్ ఆఫ్ లా ఇంప్లిమెంట్ కావాల్సిందేనని తెలిపారు. అనవసరంగా ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని.. తప్పు చేసిన ఎవర్నీ ఈ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. ప్రతి గోడౌన్‌లో ఎంత స్టాక్ ఉందో లెక్కలు తీయడం మొదలుపెట్టామని తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. పేర్ని నానికి లుక్అవుట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో వైసీపీ నేతలు పరామర్శించడాన్ని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తప్పుబట్టారు. రూ.90 లక్షల విలువైన 187 టన్నుల బియ్యాన్ని పేర్ని నాని కుటుంబం తినేసిందని దుయ్యబట్టారు. అందుకే పేర్ని నాని కుటుంబమంతా పరారీలోనే ఉందని పేర్కొన్నారు. దొంగ అయిన పేర్ని నానికి పరామర్శలు విడ్డూరమని విమర్శించారు. పేదల బియ్యం నొక్కేసి పేర్ని నాని నీతి కబుర్లు చెబుతున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండిపడ్డారు. పేర్ని నాని వ్యవహారంతో వైసీపీ మొత్తం దొంగల పార్టీనే అని అర్థమవుతుందని విమర్శించారు.

## ఏ ఒక్కరినీ వదలం

-మొదటిపేజీ తరువాయి



రూ.90 లక్షల విలువైన బియ్యం మాయం చేసి ఎారి ఎాో యాంని విరుచుకుపడ్డారు. పోయిన బియ్యానికి డబ్బులు చెల్లిస్తామని తన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో లక్షల టన్నుల బియ్యాన్ని వైసీపీ మాఫియా బొక్కేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ... వాళ్ల నాయకుడో గజదొంగ అంటూ వ్యాఖ్యలు చేశారు. తండ్రి కొడుకులు బందరు యువతను గంజాయి మత్తులో నెట్టారన్నారు. అవినీతి కోసం ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చడం దుర్మార్గమన్నారు. బియ్యం కుంభకోణంలో పేర్ని నాని అడ్డంగా బుక్కయ్యాడని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

కాగా.. మచిలీపట్నం గోదాంలో బియ్యం మాయం కేసులో పోలీస్, పౌరసరఫరాల శాఖల్లో కదలిక వచ్చింది. వారం రోజులుగా అజ్ఞాతంలోకి మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబ ఉంది. వారిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. నిన్న (సోమవారం) సాయంత్రం అజ్ఞాతం నుంచి పేర్ని నాని బయటకొచ్చారు. ఇంకా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతం వీడలేదు. గోడౌన్లు ఆమె పేరుతో ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం అమ్ముకున్న పేర్ని నాని అవినీతి కారణంగా ఆయన భార్య జయసుధకు తిప్పలు తప్పడం లేదు.

మచిలీపట్నం జిల్లా కోర్టు, ఏపీ హైకోర్టుల్లో ముందస్తు బెయిల్ కోసం పేర్నినాని పిటీషన్లు దాఖలు చేశారు. కోర్టు నిర్ణయం వెలువడే వరకు అజ్ఞాతంలోనే భార్యను పేర్ని నాని ఉంచారు. నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నప్పటికీ.. వారి ఆచూకీ కొనుగొనడంలో కృష్ణా పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కొంతమంది అధికారులు, టీడీపీ నేతలు పేర్ని నానికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

# ఇసుక అక్రమార్కులకు చెక్

శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు పిలుపుతో శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం కదలింది. ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝులిపిస్తోంది. ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్న ఇసుక మాఫియాకి అడ్డుకట్టు వేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇసుక లోడ్ చేసుకుని ఒక చోట డంప్ చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా దుమారం రేపింది. ఎచ్చెర్ల మండలంలోని తమ్మినాయుడుపేట వద్ద ఉండే నాగావళి నది పరివాహక ప్రాంతంలో ఇసుకను అడ్డగోలుగా తవ్వేసుకుంటున్నారు. అక్కడి రేవులో ట్రాక్టర్‌లలో ఇసుకను లోడ్ చేసి వాటిని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలలో డంప్ చేస్తున్నారు. ఒక చోట ఇసుకను డంప్ చేసిన తర్వాత దానిని అక్రమంగా లారీల్లో లోడ్ చేసి ఇసుకాసురులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఈ తంతు తమ్మినాయుడుపేట కేంద్రంగా కొనసాగుతుంది. స్థానికంగా ఉండే రెవెన్యూ, పోలీసు అధికారులు తమ్మినాయుడుపైట వైపు కన్నెత్తి చూడకపోవడం తో ఇసుక మాఫియా మరింతగా రెచ్చిపోతుంది. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంతో స్థానికంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని చర్యలు తీసుకోవాలని పలువురు సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సీఎంవో ఆదేశాలతో ఎచ్చెర్ల మండలానికి సంబంధించిన రెవెన్యూ, పోలీసు అధికారులు కదిలారు. సిబ్బందితో కలసి తమ్మినాయుడుపేట వద్దకు చేరుకని ట్రాక్టర్లను అడ్డుకున్నారు. అక్కడ ఉండే ఓ చోట ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లుగా గుర్తించారు.



ఇసుకలోడుతో ఉన్న 14 ట్రాక్టర్లను రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది కలసి అడ్డుకున్నారు. ఈ ట్రాక్టర్లను అడ్డుకోవడంతో ఇసుక రవాణాదారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకోవచ్చని వారు అధికారులతో వాగ్వాదానికి దిగి హడావుడి చేశారు. జాతీయ రహదారిపై వరుసగా ట్రాక్టర్లు, పెద్ద ఎత్తున ఇసుక రవాణాదారులు మోహరించిన దృశ్యాలు అక్కడ కనిపించాయి. ట్రాక్టర్లను అడ్డుకున్న అధికారులు ఇసుక అక్రమ రవాణా వెనుక ఎవరున్నారన్న దానిపై ఆరా తీసే పనిలో పడ్డారు. ట్రాక్టర్లను సీజ్ చేశారు. ట్రాక్టర్ల డ్రైవర్లు అక్కడ నుంచి వాటిని తీసుకువెళ్ళిపోవాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని వాటిని అక్కడే నిలిపివేసారు. నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ, పోలీసు అధికారులు వివరించారు. తమ్మినాయుడుపేట నుంచి ఇసుక నిత్యం అక్రమ రవాణా కొనసాగుతుంది. స్థానిక నేతలు తెర వెనుక ఉండి ఈ దందాను కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్లతో ఇష్టారాజ్యంగా ఇసుకను నదీ పరివాహక ప్రాంతంలో లోడ్ చేసి జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలాల్లో ఇసుకను డంప్ చేస్తున్నారు. ఇసుకను పెద్ద ఎత్తున నిల్వ చేసిన తర్వాత దానిని లారీలలోకి ఎక్కించి విశాఖపట్నం తరలిస్తూ అక్రమార్కులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఇసుకాసురులు లక్షలకు లక్షలు వెనుకేసుకుంటున్నారు. అనధికారికంగా ఇసుకను తరలిస్తూ దందాను బహిరంగంగానే కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వారు ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు. స్థానిక నేతలు అండదండలు ఇసుకాసురులకి ఉండడంతో సామాన్యులు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారు. అసలు తమ్మినాయుడుపేట వద్ద అధికారిక ఇసుక ర్యాంపు లేదు. అధికారిక ర్యాంపులలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వగా ఇక్కడ అధికారిక ర్యాంపు లేకపోయినప్పటికీ ట్రాక్టర్లలోకి ఇష్టానుసారంగా ఇసుకను లోడ్ చేసి అక్రమంగా తరలించుకుంటున్నారు. యథేచ్ఛగా ఈ ఇసుక దందా తమ్మినాయుడుపేట వద్ద కొనసాగుతుంది. దీంతో కొంతమంది ధైర్యం చేసి సిఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో అక్కడ నుంచి వచ్చిన ఆదేశాలతో అధికారులు కదిలారు. ట్రాక్టర్లను అడ్డుకున్నారు. నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడం కాకుండా నిరంతరం తమ్మినాయుడుపేట వద్ద నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నెల్లూరు టూ గోదావరి...పందెం కోళ్లు... రెడీ

నెల్లూరు : సంక్రాంతి అంటే పందెం కోళ్ల చిందులు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. సంక్రాంతి అంటే పందెం కోళ్లు గుర్తుకొస్తాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో కోళ్ల పందాలు చాలా జోరుగా భారీ ఎత్తున జరుగుతాయి. అందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం అవుతున్నారు. పందెం కోళ్లను నెల్లూరు జిల్లాలో పెంచి, గోదావరి జిల్లాల్లో అమ్మకాలు మొదలయ్యాయి. వీటికి గిరాకీ చాలా ఎక్కువే ఉందని అమ్మకందారులు చెబుతున్నారు. ఒక్కో కోడి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. స్థానిక పుంజుల కంటే ఇది చాలా తక్కువ ధర. ఉభయ గోదావరి జిల్లాలకు నెల్లూరు సింహపురి నుంచి కోడి పుంజులు వస్తున్నాయి. నెల్లూరు జిల్లాల్లో పెంచిన కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ తదితర జాతుల కోడి పుంజులను గోదావరి జిల్లాల్లో అమ్ముతున్నారు. పందెం రాయుళ్లు ఆయా కోడి పుంజులను కొనుగోలు చేస్తున్నారు. సింహపురి కోడి పుంజులపై పందెం రాయుళ్లు ఆసక్తి చూపుతున్నారు. నెల్లూరు జిల్లా వ్యాపారులు రావుల పాలెం-ఏలూరు జాతీయ రహదారి, రద్దీ రోడ్ల వెంబడి కోడి పుంజులను అమ్మకాలు చేస్తున్నారు.సంక్రాంతి వచ్చిందటే ఉభయ గోదావరి జిల్లాల్లో గుర్తొచ్చేది కోడి పందాలే. తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాట్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందాలు జోరుగా సాగుతాయి. పెద్ద బరుల్లో రోజుకు 20 నుంచి 30 పందాలు జరిగితే, గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరం అవుతాయి. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందాలను నేర్పడం వంటివి చేస్తారు. అయితే ఉభయ గోదావరి



జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా, ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు. భీమవరం బ్రీడ్ పుంజులకు ఉన్న గిరాకీని దృష్టిలో పెట్టుకుని నెల్లూరులో కూడా కోళ్ల పెంపకం దారులు వీటినే అక్కడ పెంచుతున్నారు. నెల్లూరు భీమవరం బ్రీడ్ కోళ్లను పెంచి, ఉభయ గోదావరి జిల్లాల్లో తెచ్చి అమ్ముతున్నారు. ఇంకో నెల రోజుల్లో సంక్రాంతి పండగ రానుంది. నెల్లూరు జిల్లాకు చెందిన నాటుకోళ్ల పెంపకం దారులు, వ్యాపారులు అప్పుడే గోదావరి జిల్లాల్లో కోడి పుంజులను అమ్మేందుకు తీసుకొస్తున్నారు. ఒక్కొక్కరు 15 నుంచి 20 కోడి పుంజులను తెచ్చి అమ్ముతున్నారు. నలుగురైదుగురు బృందంగా ఏర్పాడి రావులపాలెం-ఏలూరు జాతీయ రహదారి వెంబడి, ఇతర రోడ్ల పక్కన ఖాళీ ప్రదేశాల్లో పందెం కోడి పుంజులను అమ్ముతున్నారు.పందెం కోళ్లలోని దాదాపు అన్ని రకాల జాతులు నెల్లూరు అమ్మకం దారుల వద్ద అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా పందేల కోసం గోదావరి జిల్లాల్లో సిద్ధం చేసిన పుంజులు చాలా ధర ఉంటాయి. పందెం పుంజులను కొత్త అల్లుళ్ల మాదిరిగా దిట్టంగా పెంచుతారు. వాటికి మూడు నెలల ముందునుంచే మటన్ కీమా, డ్రైఫ్రూట్స్, ఇతర బలాన్నిచ్చే ఆహారం అందిస్తుంటారు. శరీర బలంగా ఉండేందుకు వాకింగ్, ఈత కొట్టడించడం, పరిగెత్తించడం, నీళ్ల పోతలు, శాఖాలు తదితర రూపాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు.వాటికి అందించే ఆహారం, శిక్షణను బట్టి ఒక్కొక్క పుంజు ధర రూ.25 వేల నుంచి రూ. లక్ష కూడా దాటి పోతుంది. అదే నెల్లూరు పంజులు అంత భారీ ధరలు ఉండవు. చూడటానికి స్థానిక పుంజులకు ఏమాత్రం తీసిపోని విధంగా సైజులు, రంగుల్లో నెల్లూరు పుంజులు ఉంటాయి. పంజు రంగు, ఎత్తు, బరువును బట్టీ వాటి ధర రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుంది. దీంతో తక్కువ ధరకు రావడంతో పందెం రాయుళ్లు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. వాటి కాళ్ల సామర్థ్యం, ప్రత్యర్థిపై దాడి చేసే వేగాన్ని పరీక్షించేందుకు డింకీ పందేలు కట్టి బాగున్న కోడి పుంజులను బేరమాడి కొనుగోలు చేస్తున్నారు. నెల రోజుల పాటు వాటికి తగిన మేతను అందించి శిక్షణ ఇచ్చి కోడి పందెలకు సన్నద్ధం చేస్తారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)



జిల్లాలో 2024-25 సంవత్సరానికి 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ తెలిపారు. అందులో దర్శి, మండ్లమూరు, త్రిపురాంతకం మండలాలో ఏర్పాటు చేసిన 7 కొనుగోలు కేంద్రాల ద్వారా 425 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 62 మంది రైతుల వద్ద నుండి సేకరించి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రైస్ మిల్లుల వద్ద నుండి ఒక కోటి 50 లక్షలు బ్యాంకు గ్యారెంటీ తీసుకోవడం జరిగిందని తెలిపారు. రానున్న మూడు రోజుల్లో మరో మూడు కోట్లు బ్యాంకు గ్యారంటీ ఆయా రైస్ మిల్లులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి 62 మంది రైతులకు 94 లక్షలు వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరిగిందని తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల్లోనే మద్దతు ధర సొమ్మును సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. 650 టార్పాలిన్ పట్టలను కొనుగోలు చేయడం జరిగిందని, వర్షాభావ పరిస్థితుల వలన రైతులు టర్పాలిన్ పట్టలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పెండింగ్ యుఐ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్
- దొంగతనాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- చోరీ సొత్తు రికవరీ శాతాన్ని పెంచాలి
- విధుల్లో విశేష ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేసిన ఎస్పీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో మంగళవారం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ ముఖ్యంగా పెండింగ్ గ్రేవ్ ,నాన్ గ్రేవ్ కేసులు, అట్రాసిటీ కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు, మిస్సింగ్ కేసులు ,ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యుఐ పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యుఐ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జీషీట్లు ఏవిధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిఓసిఎస్ఓ కేసులు, రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను సీసీఎన్‌టీఎన్‌లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలని, రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులను తనిఖీ చెయ్యాలని, జైలు రిలీజ్డ్ మానిటరింగ్ ద్వారా పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సత్ప్రవర్తన కలిగి ఉన్న వారి షీట్స్ లిస్ట్ అవుట్ చేయాలని, ఎస్సీ,ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్‌లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా (తరువాయి 4లో...)

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, డిశంబర్ 17)

ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరై ప్రజలనుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు లోపాలు చోటు చేసుకున్నాయని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఇది గొప్ప సదవకాశామని, దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగిందని, మీ భూమి మీ దగ్గరే ఉండాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు లకు శ్రీకారం చుట్టి ప్రభుత్వం యంత్రాంగం మీ దగ్గరకే వచ్చి మీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ రెవెన్యూ సదస్సులకు రెవెన్యూ అధికారులతో పాటు అనుబంధంగా వున్నటువంటి దేవాదాయ, ఫారెస్ట్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ తదితర సంబంధిత శాఖల అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 18240 ఎకరాలు ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్ చేసినట్లుగా, అక్రమాలు జరిగినట్లుగా పిర్యాదులు రావడం జరిగిందన్నారు. భూ యజమానులకు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి మొదటి వారంలో కొండపి, గిద్దలూరు నియోజక వర్గాల్లో జరిగే రెవెన్యూ సదస్సులకు రెవెన్యూ శాఖ మంత్రి గారు, సీసీఎల్ఏ అధికారులు హాజరుకానున్నట్లు మంత్రి ఈ సంధర్భంగా తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సదస్సులు.. గ్రామీణ ప్రజలకు, రైతులకు గొప్ప సదవకాశామని, ఈ సదస్సులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి (తరువాయి 4లో...)

# వాళ్ళిద్దరికీ కుదరలేదు...?

పంపకాల్లో కుదరని ఏకాభిప్రాయం
వారం రోజులుగా ఈసీలు రాక అగచాట్లు
ఇబ్బందులు పడుతున్న ప్రజలు
పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమా మజాకా..!!

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 17)



అవును వాళ్ళిద్దరికీ కుదరడం లేదు....దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. కానీ వారు మాత్రం తమకు రావాల్సిన వాటాల్లో తేడాలపైనే అంతర్గతంగా కుమ్ములాడుకుంటున్నారనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది. ఇంతకీ ఎవరూ..ఏమా కథా అనుకుంటున్నారా....! వారే నండి మన పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రధాన రిజిస్ట్రార్ అధికారిణి, సూపరింటెండెంట్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్....ఆలస్యంగా ఈ ఘటన వెలుగు చూసింది. ఈ నెల 11వ తేదీన దరఖాస్తు చేసుకున్న ఈసీలను నేటికి కూడా పలువురికి అందించిన దాఖలాలు లేవు. వాస్తవానికి ఈసీ ఇవ్వడానికి ఒకటి లేదా రెండు రోజుల్లో గతంలో పని చేసిన అధికారులు ఇచ్చే వారు. కానీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్ ఒకరికి ఒకరు పంతాలకు పోయి ప్రజలను, రైతులకు నరకం చూపిస్తున్నారు. కేవలం ఆ కార్యాలయానికి వస్తున్న మామూళ్ళ పంపకాలు సక్రమంగా జరగడం లేదని ఇరువురూ పంతాలకు పోయినట్లు జోరుగా చర్చ సాగుతోంది. వారం రోజుల్లో ఈ పంపకాల జాతర సాగుతూనే ఉంది. ఈసీలకు కూడా మామూళ్ళు ఇవ్వాల్సిందేనని అక్కడి అధికారులు పట్టుబడుతున్నట్లు పలువురు చెబుతున్నారు. ఈసీలకు కక్కుర్తిపడుతున్నారంటూ ప్రజలు, రైతులు వాపోతున్నారు. వాస్తవానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఫీజ్ టు ఫీజ్ వసూలు చేస్తున్నా ఆ మామూళ్ళలో ఎవరికి ఎంత వాటా ఇవ్వాలనేదాని పైనా ఈ అంతర్గత కుమ్ములాటలు సాగుతున్నాయనే ప్రచారం సాగుతోంది. ఇంత జరుగుతున్నా కానీ ఉన్నతాధికారులు సైతం పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఈసీలకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రం వారం రోజులుగా ప్రతి నిత్యం కార్యాలయానికి వస్తున్నా రిజిస్ట్రార్ అధికారులు మాత్రం నిర్లక్ష్యపు సమాధానమే తప్ప ఈసీలు మాత్రం ఇవ్వడం లేదని చెబుతున్నారు. మరి ఇప్పటికైనా జిల్లా రిజిస్ట్రార్ పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న పంపకాల తేడా పై దృష్టి సారించి ప్రజలకు సరైన సమయంలో సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి మరి...!

# పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 17)

పేదలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2 లో నిలిచిపోయిన గృహాల పునరుద్ధరణకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శ్రీకారం చుట్టారు. మంగళవారం కాలనీలోని లబ్ధిదారుల ఎమ్మెల్యే సమావేశమయ్యారు. త్వరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పన కోసం రూ.40 కోట్లు నిధులు మంజూరు కాబోతున్నాయన్నారు. గతంలో ఉన్న గృహాల స్కీం ను రద్దు చేసి కొత్త స్కీంలో గృహాలు నిర్మించుకునేలా చేస్తామన్నారు. దీని కోసం అప్పట్లో తీసుకున్న మొదటి దశ నిర్మాణ బిల్లు నగదును చెక్కిస్తే (తరువాయి 4లో...)

# పెండింగ్ యుఐ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి










యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో, పొగ మంచు పడే సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చేయాలని, మైనర్ డ్రైవింగ్ చేసే వారికీ వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, పెండింగ్ చలానాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చేయాలన్నారు. వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు.

### ప్రతిభకు ప్రశంస

ఎస్సీ, ఎస్టీ, పోక్సో, మర్డర్ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేయుట, లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో ఎక్కువ కేసులు డిస్పోసల్ అయ్యేలా చూడటంలో విశేష ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎస్బీ డిఎస్పీ సురేష్ బాబు, డిఎస్పీలు ఆర్ శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, డీసీఆర్‌బీ సీఐ దేవ ప్రభాకర్, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా షర్మిలమ్మ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్టింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ రాష్ట్రంలో సమస్యల మీద నిజమయిన పోరాటం చేస్తుంది షర్మిలా రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేసారు. పీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలతో మమేకం అవుతూ, రాజశేఖరరెడ్డి చిరకాల వాంఛ అయిన రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా షర్మిలారెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పీసీసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవమే లక్ష్యంగా రాబోయే ఎన్నికలలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి షర్మిలారెడ్డి కృషిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ద్యోగుల కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను, విజయేంద్ర బహుజన, మన్నం ప్రసన్న రాజు, తెలగతోటి బుజ్జి, బొడ్డు సతీష్, సుధీర్, రాజశేఖర్, పైనం మధు, రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రమేష్ గిడియోన్, వేణు, యాకోబు పాల్గొన్నారు.

## పెంచిన కరెంటు బిల్లును తగ్గించాలి

### సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

పెంచిన కరెంటు బిల్లును తగ్గించాలని ప్రజల పైన వేసిన 17వేల కోట్ల భారాలను రద్దు చేయాలని కరెంటు బిల్లులను సిపిఎం 49వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో 60 అడుగుల రోడ్డు జంక్షన్లో దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు జీ రమేష్ మాట్లాడుతూ ఈ నెల నుండి కొత్త ట్రూ ఆఫ్ చార్జీలు 17 వేల కోట్లు ప్రజలపై బిల్లులరూపంలో భారాల మోపారు. ఈ బిల్లును చెల్లించలేమని ప్రజలు బిల్లును దగ్ధం చేసి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని భారాలను రద్దు చేయాలని కరెంటు నష్టాలను ప్రభుత్వమే భరించాలని విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో కరెంటు చా ర్జీలను పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆదానితో మౌనం వహించడం కరెంట్ భారాలు వేయడాన్ని తప్పుపట్టారు. కరెంట్ భారాలు గత ప్రభుత్వం తప్పిదం అని వారిపై మోపి ప్రస్తుత ప్రభుత్వం తప్పుకోవటం మంచి విషయం కాదన్నారు. వెంటనే భారాలను ఉపసంహారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శులు వి.మాలకొండయ్య, జి.ఆదిలక్ష్మి 49వ డివిజన్ నాయకులు జి.బాలకృష్ణ ఎం. ఆదినారాయణ , పాపని, సుబ్బారావు, టి. వీరయ్య ,కే రాజేశ్వరి, డి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం




గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను పరిశీలించారు. సచివాలయం రికార్డ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారి, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తహసీల్దార్ ఆంజనేయులు, వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం

కొత్తం స్కీం లో చేరొచ్చన్నారు. సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా నారాయణ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా అయితే ఈ కాలనీ రూపు రేఖలే మారుతాయి అన్నారు. గత ఐదేళ్లు వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పై పూటకో అబద్ధపు మాటలు చెప్పి కాలం వెల్లబుచ్చారన్నారు. ఇటీవల కూడా జరిగిన సమావేశంలో ప్రాజెక్టు పూర్తి అయిందని వైకాపా అధినేత జగన్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పునరావాస కాలనీలకు డబ్బులు చెల్లించని నువ్వు ప్రాజెక్ట్ పూర్తి చేశామని ఎలా చెబుతున్నావని విమర్శించారు.



## సముద్ర నీటితో విద్యుత్ ఉత్పత్తి పై పార్లమెంటులో మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

దేశంలో సముద్ర నీటితో విద్యుత్ ఉత్పత్తి సాధ్యత, అంచనాలు, ఆర్థిక సాధ్యత, ఉపయోగం,ఆదాయం, పరిశోధన ,అభివృద్ధికి కేటాయించిన నిధులు, విద్యుత్ ప్లాంట్ల పర్యావరణ ప్రభావం ,క్రొత్త ప్లాంట్ల పథకాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర క్రొత్త, పునరుత్పాదక శక్తి, విద్యుత్ శాఖ మంత్రి, శ్రీపాద్ ఎస్సో నాయక్ సమాధానమిస్తూ సముద్రపు నీటి ఆటు –పోట్ల శక్తిని విద్యుత్ గా మార్చడమే టైడల్ ఎనర్జీ అని, బొగ్గు, చమురు ఇంధనాలు, గాలి, సౌరశక్తి వలె కాక ఖచ్చితమైన అంచనాలు వేయవచ్చునని, అయితే ఈ విద్యుత్ ప్లాంట్ల వలన లాభంపై అంచనా వేయలేదని, నిధులు ఏమీ కేటాయించలేదని , సముద్ర నీటితో విద్యుత్ ప్లాంట్ల ఏమీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. దేశంలో సముద్ర నీటితో 12,455 మెగా వాట్ల విద్యుత్ వుత్పత్తి, సముద్ర అలల ఆటు పోట్లతో 41,300 మెగా వాట్ల విద్యుత్ వుత్పత్తి సాధ్యతపై 2014లో కేంద్ర విద్యుత్ శాఖ అంచనా మాత్రం వేసిందని తెలిపారు. సముద్ర నీటితో విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు 22 ప్రతిపాదనలు రాగా, 2 ప్రతిపాదనలు ఆమోదించడినవని తెలిపారు. క్రొత్త ,పునరుత్పాదక ,సముద్ర నీటితో విద్యుత్ ఉత్పత్తి విస్తృత విస్తరణకు దేశీయ సాంకేతిక అభివృద్ధికి "పునరుత్పాదక శక్తి పరిశోధన,సాంకేతిక అభివృద్ధి కార్యక్రమం క్రింద ఆర్థిక సహాయం ప్రభుత్వ సంస్థలకు 100 శాతం, ప్రైవేటు సంస్థలకు 70 శాతం అందించబడునని కేంద్ర మంత్రి తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

ఒంగోలులోని ప్రకాశం జిల్లా కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా, పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పీసీసీ జనరల్ సెక్రటరీ ఈదా సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ శ్రీరామ క్రిస్టోఫర్ అందించారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ' క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం అన్నారు. ప్రజల క్షేమం కోసం ఆయన సిలువ మీద చేసిన భలియాగం ఎంతో బాధ కలిగించే అంశం అని అన్నారు. ప్రభువు మార్గంలోనే అందరూ ఇతరుల కోసం జీవిస్తే దేశం సస్యశ్యామలం అవుతుందన్నారు. శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ క్రీస్తు నేర్పిన ప్రేమ, క్షమించే గుణం కలిగిన నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అని అన్నారు. అతి కిరాతకంగా ఇందిరా గాంధీనీ, రాజీవ్ గాంధీని చంపిన వారిని కూడా క్షమించరాని గుర్తు చేశారు. క్రీస్తు నేర్పిన ప్రేమ, దయ, కరుణ వంటి గుణాలు కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాహుల్ గాంధీ గారు కూడా ఇవే గుణాలు దేశమంతటా వ్యాప్తి చెందాలి అని, బిజెపి హింసాకాండకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు అని అన్నారు.ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ" క్రీస్తు తన జీవితం ద్వారా ఏ విధంగా అయితే ప్రపంచ శాంతి కలగాలని కోరుకున్నారో, అదే విధంగా ప్రపంచ శాంతి కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుంది అని అన్నారు. క్రైస్తవ్యం ప్రపంచ శాంతి నెలకొల్పడానికి మంచి మార్గము అని అన్నారు. పాలపర్తి విజేష్ రాజ్, కో-ఆర్డినేటర్, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ " క్రీస్తు బోధన ద్వారా ప్రేరేప్రితం అయిన అనేక మంది మిషనరీస్ వివిధ దేశాల నుండి భారత దేశానికి వచ్చి బడుగు, బలహీన వర్గాల వారికి విద్యా, ఆరోగ్య సేవలు అందించారు అని, వారి సేవలు మరియు క్రీస్తు జీవితం అందరికీ స్ఫూర్తి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు , ఉద్యోగుల కాంగ్రెస్ ఛైర్మన్ కైపు వెంకట కృష్ణా రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను, విజయేంద్ర బహుజన, మన్నం ప్రసన్న రాజు, తెలగతోటి బుజ్జి, బొడ్డు సతీష్, దాసరి రవి సుధీర్, రాజశేఖర్, పైనం మధు, రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, రమేష్ గిడియోన్, వేణు, యాకోబు పాల్గొన్నారు.






## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రెవెన్యూ సదస్సులు

### టిడిపి నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 17)

మంగళవారం పామూరు మండలం ఇన్నిమెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ఇనిమేర్ల గ్రామ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలు తెలుసుకొని తాసిల్దార్ వివరించారు ఈ సందర్భంగా నల్లబోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వ రెవెన్యూ సదస్సులను శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు , అడుసుమల్లి ప్రభాకర్ ,గుంటిపల్లి శ్రీను, తడికమల సుబ్బారావు ,పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెప్మా అధికారులుకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం

### నెల్లూరుని స్మార్ట్ సిటీ చేసే విధంగా చర్యలు

### నారాయణ మెడికల్ కాలేజీలో

### మెప్మా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 17)

నెల్లూరుని స్మార్ట్ సిటీ చేసే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని నారాయణ మెడికల్ కాలేజీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా ఎండీ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజలు పాల్గొన్నారు. అనంతరం మెప్మా అధికారులకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం చేసి...పలు సూచనలు, సలహాలు చేశారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

### ఎంపీడీఓ జాన్ సుందరం







(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 17)

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ జాన్ సుందరం అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండో రోజు సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎస్ఐఆర్డీపీఆర్ ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్ అభియాన కింద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రాజు, అంగన్వాడి సూపర్వైజర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా పండుగ వాతావరణంలో నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రమాణ స్వీకారం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 17)

నర్తకి సెంటర్ నుంచి వేలాది మంది అభిమానుల నడుమ గంటల పాటు నుడా కార్యాలయం వరకు సాగిన బైకు ర్యాలీ, భారీ గజమాలతో కోటంరెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకారం అనంతరం కోటంరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ. నా తమ్ముడు ప్రమాణ స్వీకారానికి రాలేకపోయినా కోటంరెడ్డి నా గుండెల్లో ఉంటారంటూ బాలకృష్ణ ఏర్పాటు చేసిన ఎల్ఈడి పానల్లో చెప్పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న కోటంరెడ్డికి పార్టీ సముచిత స్థానం కల్పించిందంటూ మంత్రులు ప్రజాప్రతినిధులు వెల్లడించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ ( నుడా ) ద్వారా చరిత్రలో నిలిచిపోయేలా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ యండి ఫరూక్ సూచించారు. మంగళవారం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత నగరంలోని నర్తకి సెంటర్ నుండి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తోడుగా అశేష అభిమానులు, వేలాది కార్యకర్తలు వెంట రాగా భారీ ర్యాలీ గా నుడా కార్యాలయంకు కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేరుకున్నారు. అభిమానుల కేరింతలు, ఆనందోత్సాహాల నడుమ ఈ భారీ ర్యాలీ జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి , సర్వేపల్లి, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి హాజరయ్యారు. అతిథులకు ఘన స్వాగతం పలికిన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్, నుడా విసి సూర్య తేజ అనంతరం నుడా చైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తాను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామినయ్యానని అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా రాష్ట్రంలోని నగరాలు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరి సహకారంతో నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని నుడా చైర్మన్‌కు సూచించారు. కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కష్టపడినందునే పదవి వరించిందన్నారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి సాధనే లక్ష్యంగా నుడా పనిచేయాలన్నారు. నుడా పరిధి జిల్లా అంతటా ఉన్నందున అన్ని నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యత నుడా చైర్మన్ పై ఉందన్నారు. నుడా అభివృద్ధికి ఏర్పాటుచేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే టిడ్కో ఇళ్ల సముదాయంలో ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, 21 అర్బన్ అథారిటీలు ఉన్నాయన్నారు. పట్టణ జనాభా 34 శాతం వృద్ధితో ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ప్రజలకు అనుకూలమైన విధి విధానాలు రూపకల్పన చేస్తుందని, త్వరలోనే ఖరారు చేసి విడుదల చేస్తామన్నారు. సంపద సృష్టి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలోని అన్ని అర్బన్ అథారిటీలకు జాయింట్ కలెక్టర్లను వైస్ చైర్మన్లు గా నియమించామన్నారు. నెల్లూరు నగరానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుటకు తన వంతు కృషి చేస్తానన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణ కు కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అంటే ఎంతో అభిమానం ఉన్నారు.. సొంత అన్నదమ్ముల కంటే ఎక్కువగా కోటంరెడ్డిని బాలకృష్ణ అభిమానిస్తారని వెల్లడించారు.. కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు జిల్లా బాలకృష్ణ అంటూ వ్యాఖ్యానించారు.. మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరుకి ఔటర్ రింగ్ రోడ్డు వచ్చేలా నుడా చైర్మన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. చెట్లను పెంచడం పై దృష్టి పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.. అమరావతి అభివృద్ధికి పెడుతున్న వేల కోట్ల రూపాయలలో కొంత భాగాన్ని నెల్లూరు అభివృద్ధికి కూడా కేటాయించేలా చూడాలంటూ మంత్రి నారాయణని కోరారు.. నుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఐ లవ్ నెల్లూర్ నినాదంతో పరిశుభ్రమైన, సుందరమైన నెల్లూరు ను తీర్చిదిద్దటానికి, అదేవిధంగా జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుత పదవి కార్యకర్తలు పెట్టిన బిక్ష మాత్రమేనని, ఇందుకు సహకరించిన కూటమి నాయకులకు తన కృతజ్ఞతలన్నారు. అదేవిధంగా పార్టీలకతీతంగా నెల్లూరు జిల్లాకు విశేష సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆనం వివేకానంద రెడ్డి, మంగమూరి శ్రీధర కృష్ణారెడ్డి, మాగుంట పార్వతమ్మ, అలాగే నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య, ఉగ్గాల రాజేశ్వరమ్మ విగ్రహాలను నెల్లూరు నగరంలో ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం చివరలో అగ్రశ్రేణి నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నుడా చైర్మన్ కు ఫోను చేసి తమ శుభాకాంక్షలు అందచేశారు. సీనియర్ మంత్రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పదంలో నడపాలని శ్రీనివాసులరెడ్డికి సూచించారు. అలాగే కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంభాషణ అంతా మైకు ద్వారా ప్రజలందరికీ వినిపించడంతో ఒక్కసారిగా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇతర టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## తమిళనాడు ప్రజలకు టిటిడి శీఘ్ర దర్శన టికెట్లను పునరుద్ధరించాలి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరిన తమిళనాడు టూరిజం మంత్రి రాజేంద్రన్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 17)

తమిళనాడు టూరిజం కార్పొరేషన్‌కు ఎప్పటిలాగే తిరుమల తిరుపతి శీఘ్ర దర్శన టిక్కెట్లను కేటాయించాలని ఆ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి రాజేంద్రన్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంత్రి ఆనంకు లేఖను అందజేశారు. మంగళవారం ఉదయం చెన్నై నుంచి నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తమిళనాడు పర్యాటక శాఖ మంత్రి రాజేంద్రన్‌కు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్ ఘనస్వాగతం పలికారు. వేదపండితుల వేద ఆశీర్వాచనాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 1974వ సంవత్సరం నుంచి తమిళనాడు టూరిజం డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు టిటిడి దర్శన టిక్కెట్లను కేటాయిస్తుందని, దీంతో తమిళనాడులోని భక్తులు చాలామంది ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ శ్రీవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ప్రభుత్వం టీటీడీ కల్పించిన అవకాశాన్ని భక్తుల సేవ కోసం వినియోగిస్తున్నట్లు తమిళనాడు టూరిజం మంత్రి రాజేంద్రన్ మంత్రి ఆనంకు వివరించారు. అయితే ఇటీవల అన్ని టూరిజం కార్పొరేషన్లకు ఈ శీఘ్ర దర్శన టికెట్ల కోటాను టీటీడీ బోర్డు రద్దు చేసిందని, దీనిని వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన మంత్రి ఆనంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఆనం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఆర్డీవో అనూష తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 17)

పొదిలి పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల దినోత్సవం కార్యక్రమం మంగళవారం ఏ బాదుల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెన్షనర్ల ముఖ్యకారకుడైన డిఎస్ నకార కి పెన్షనర్లు అందరూ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, పెన్షన్ ప్రభుత్వ విచ్చే బిక్ష కాదని, పెన్షనర్లకు రావాల్సిన బకాయి జీతం అని పెన్షన్ కోసం ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడిన అవసరం లేదని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారము పెన్షన్ ఇవ్వవలసి ఉన్నదని అన్నారు. పెన్షన్ సాధన కొరకు నకార చేసిన పోరాటం గురించి వివరించారు. ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ పెన్షనర్లకు రావాల్సిన రెండు డిఆర్‌లు, పిఆర్సి బకాయిలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, గత ప్రభుత్వము తగ్గించిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ హనుమంతరావు జిల్లా విషయాల గురించి వివరించారు. 75 సంవత్సరములు నిండిన 15 మంది పెన్షనర్లకు శాలువలు దండలతో సత్కరించారు. కార్యక్రమంలో జి జోసెఫ్, మదార్‌వలి, మీరావలి, తదితరుల పాటలు పద్యాలు వినిపించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదార్ వలి, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ డిఎల్ నరసింహారావు, చిట్టెంశెట్టి సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ కే జై మోహన్‌రావు, గోవిందయ్య, అబ్దుల్ హై, బాల వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, పెన్షనర్ల భవన నిర్మాణంలో సహకరించిన సామంతపూడి నాగేశ్వరరావు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్గొని పెన్షనర్లకు తమ శుభాకాంక్షలు తెలిపారు.




# పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీలను విధుల్లో తీసుకోవాలి25

### రిలే దీక్షలు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)

స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న మేస్త్రీలు, విధులు ఆపిన వారిని వెంటనే విధుల్లో తీసుకోవాలని రిలే దీక్షలు చేపట్టడం జరిగింది , దీక్షల్ని సిఐటియూ ఒంగోలు నగర ఉపాధ్యక్షుడు జి.రమేష్ ప్రారంభిస్తూ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో పారిశుధ్యం విభాగంలో గత 15 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వాలు ఏ ప్రభుత్వం అయినా కార్మికుల ఉన్న మేస్త్రి జోలికి వెళ్లలేదు, కానీ ఎన్డీఏ కూటమి అధికారులకు వచ్చిన ప్రభుత్వం .స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల్ని మేస్త్రిలుగా ఉన్నవాళ్ల విధులు ఆపుతున్నామని నోటిమాట ద్వారా ఆపివేయటం అనేది దుర్మార్గం చర్యని అన్నారు. గత 36 రోజుల నుండి నిరసన కార్యక్రమాలు శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తూ ఇక్కడున్నా అధికారులకు ఎమ్మెల్యేకు అనేక దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చిన సమస్య పరిష్కరించకుండా కార్మికులపై కక్ష సాధింపులు సరైన కాదని తెలియజేశారు .అందుకని రిలే దీక్షలు చేపట్టిన కార్మికులకు వాళ్ల సమస్యలు పరిష్కారం సిఐటియు,కార్మిక వర్గముగా, వివిధ ప్రజాసంఘాలను కార్మికుల్ని ఐక్యంగా కలిపి ఇది ప్రజా ఉద్యమంగా రూపొందిస్తామని తెలియజేశారు. ఇప్పుడుకైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకొని సమస్యని పరిష్కరించాలని, వీధిని పడిన మేస్త్రీల కార్మికుల కుటుంబాల్ని ఆదుకోవాలని హెచ్చరించారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయ్ యూనియన్ మాజీ జిల్లా కార్యదర్శి ఎండి యాసిన్ సందర్శించి కార్మికులు ఐక్య పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం పరిష్కారమవుతుందని, ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు మారినప్పుడల్లా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు పై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, ఈ వేధింపులు అరికట్టాలని అందరూ ఐక్య కలిసి ఐక్యంగా కలిసి పోరాటానికి సన్నద్ధం కావాలని మీ పోరాటానికి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేస్తూ ఈ దీక్షలో ఉన్న కార్మికులను , నిమ్మరసం ఇచ్చి దీక్షలను వివరించారు, ఈ దీక్షకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె సైదా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులు తొలగించటం అనేది సరైన పద్ధతి కాదని వీళ్లు పోరాటానికి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని వీళ్ళు వెంటనే విధుల్లో తీసుకుపోతే భవిష్యత్తులో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ , యూనియన్ నగర కార్యదర్శి టి.విజయ, నాయకులు ,కార్మికులు సిహెచ్ వెంకటేశ్వర్లు ,టీ వెంకటరావు, బి భరత్ భూషణ్ ,గణేష్ శ్యామ్ ,రామకృష్ణ, అనిల్ గోపి ,చందు, రమేష్ ,కృష్ణ ,మనోహర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంగరాల శ్రీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కేబినెట్ ఆమోదం



**త్వరలో విధి విధానాలు**
**రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**
**రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**నెల్లూరులోని కలెక్టరేట్‌లో పలు శాఖల పనితీరుపై అధికారులతో మంత్రులు సమీక్ష**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 17)**

భూ ఆక్రమణలు జరగకుండా ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకువచ్చిందని, దీనికి సంబంధించిన నియమ నిబంధనలు రూపొందిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి ఆయన రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయం, డ్వామా, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తప్పులు, భూ కబ్జాలతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల పాస్‌పుస్తకాలు, హద్దురాళ్లపై జగన్ బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సుమారు పది లక్షల కోట్లకు పైగా అప్పులు మిగిల్చిపోయారన్నారు. ఆ అప్పులకు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తుందని, వీటిని సరిచేసుకోవడానికే తమకు సమయం సరిపోతుందన్నారు. రెవెన్యూ భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామాల్లో నిర్వహిస్తుందన్నారు. ఈ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలను జిల్లాస్థాయిలోనే పరిష్కరించాలని కలెక్టర్, జేసీకి సూచించారు. పరిష్కారం కాని సమస్యలను నిర్దిష్ట గడువులోగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన భూ ఆక్రమణల నుంచి ప్రజలను కాపాడేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తమ ముఖ్యమంత్రి రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పిస్తూ నూతన చట్టం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. గత ఐదేళ్లు దెబ్బతిన్న రోడ్లకు తట్టెడు మట్టి కూడా వేయలేదన్నారు. తమ ప్రభుత్వం ఆర్అండ్‌బి రోడ్లపై గుంతలు లేకుండా చేయడానికి జిల్లాకు 20కోట్ల నిధులు మంజూరు చేసిందని, జనవరి 15లోగా వీటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 67కోట్లతో 1157 సిసి రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో మంచి కార్యకర్తలుగా పనిచేసిన అబ్దుల్ అజీజ్‌కు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సముచిత పదువులు ఇచ్చారని, అందుకు సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఎండోమెంటు భూసమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టాలని చెప్పారు. ఉపాధిహామీ నిధుల కేటాయింపు గురించి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో చర్చించామని, ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధిహామీ మిగులు నిధులను అవసరమైన ప్రాంతాలకు కేటాయిస్తామని డిప్యూటీ సీఎం చెప్పినట్లు మంత్రి ఆనం అన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కేబినెట్ ఆమోదం పొందిందని, ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందిస్తుందని, త్వరలోనే ఈ చట్టం అమలులోనికి రానున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రాళ్లపాడు రిజర్వాయర్ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో నీటిని నేటి నుంచి అందించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇక్కడి రైతులకు 130 క్యూసెక్కులు ఇస్తే రైతుల చివరి భూములకు కూడా నీరు అందుతాయని, రిజర్వాయర్ నుంచి 80 నుంచి 100 క్యూసెక్కుల నీటిని ఇప్పటికే అందిస్తున్నామని చెప్పారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో అందిస్తామని కలెక్టర్ చెప్పారు. బ్యాకమ్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన జర్మనీ కంపెనీతో చర్చించి రిజర్వాయర్ గేట్లను తెరిపించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఎక్కడెక్కడ ఇలాంటి సమస్యలు ఉన్నాయో వాటన్నింటిని గుర్తించి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని, ప్రాజెక్టు కమిటీలకు కూడా ఈనెల 21న ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఎరువులు ప్రస్తుతానికి సరిపడ అందుబాటులో ఉన్నాయని, వరిసాగు ఎక్కువగా ఉన్నందున కొరత రాకుండా ఇంకా కొంత ఎరువులు కేటాయించేందుకు కృషి చేయాలని మంత్రులను కోరారు. ఉపాధిహామీ పనిదినాలు పెంచడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఉపాధిహామీలో రైతుల పంటపొలాల్లోని డొంక రోడ్ల నిర్మాణాన్ని ఉపాధిహామీలో చేపట్టాలని, పైలెట్‌ప్రాజెక్టుగా కావలి నియోజకవర్గాన్ని పరిశీలించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కోరగా, మట్టిపనులకు ఉపాధిహామీ నుంచి డొంక రోడ్లు ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జరుగుతున్నందున, ఫిబ్రవరి, మార్చిలో రోజుకు లక్ష పనిదినాలు లక్ష్యంగా 45లక్షల పనిదినాలు పూర్తి చేస్తామని చెప్పారు. అటవీశాఖ భూముల గురించి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ భూమి ఒకరి అనుభవంలో వుంటే పాసుపుస్తకాల్లో మరొకరి పేర్లు ఉన్నాయని, ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఫారెస్ట్ హక్కుల చట్టం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీలో గతంలో జరిగిన పనులు సక్రమంగా జరిగాయో లేదో విచారించి బిల్లులు మంజూరు చేయాలని డ్వామా పీడీకి సూచించారు. తిరుమలమ్మపాలెం, నక్కలవాగుపై కాజ్‌వేలు నిర్మించాలని, జిల్లాలో లోలెవల్ కాజ్‌వేలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు చేపట్టాలన్నారు. పేదల భూములు ఆక్రమించిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని, భూ ఆక్రమణలపై వివరాలతో సహా అధికారులకు ఫిర్యాదు చేశామని, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టు సమీక్షలో ముందుగానే గేట్లు ఎందుకు పరిశీలించుకోలేదని కిందిస్థాయిలో ఇరిగేషన్ సిబ్బంది ఏం చేస్తున్నారని గత ఐదేళ్లలో ఇరిగేషన్‌శాఖ నిర్లక్ష్యంగా పనిచేయడం వలనే ఈ సమస్యలు వచ్చాయన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల గురించి గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం చేయాలని, నోషనల్ ఖాతాల పరిధిని ఆర్డీవో స్థాయికి తీసుకురావాలని కోరారు. సిజెఎఫ్ఎస్ భూములను రద్దు చేసి ప్రభుత్వ భూమిగా మార్చడం వలన రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. గతంలో టెండర్లు పిలిచిన రోడ్డు పనులకు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి పనులు చేపట్టేలా చూడాలని ఆర్అండ్‌బి ఎస్ఈని కోరారు. రోడ్లపై వున్న ముళ్ల చెట్లను జంగిల్ క్లియరెన్స్ చేయించాలని, వనసంరక్షణ సమితులను బలోపేతం చేయాలని కోరారు. నరేగా నిధులను నియోజకవర్గాల వారీగా కేటాయించాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల వలన రైతులు తమ పొలాలకు నీరు అందక నష్టపోయారని, కేవలం లక్ష రూపాయలు ఖర్చు చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. గండిపాలెం రిజర్వాయర్‌ను కూడా ముందుగా పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో 731 రెవెన్యూ గ్రామాలుండగా 232 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేశామని, వీటిలో 2951 అర్జీలు వివిధ భూసమస్యలపై అందాయని చెప్పారు. వీటిలో 120 అర్జీలను పరిష్కరించినట్లు చెప్పారు. భూ సమస్యల్లో ఆర్‌వోఆర్, 22ఎ తొలగింపులు, ఎఫ్‌ల్మెన్ సర్వే, అసైన్‌మెంటు భూముల కోసం పలు వినతులు వచ్చాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, ఎఎస్‌పి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగా భవాని, ఆర్అండ్‌బి ఎస్ఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డిఇవో బాలాజీరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డికి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల ఘన నివాళి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 17)**

సియస్‌పురం పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డి అకాల మరణం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ఉదయం వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, మండల నాయకులు బైరెడ్డి జయరెడ్డి, మాజీ ఎంపీటీసీ మితికాల గురవయ్య, వాసు, రమేష్,పెద్దన్న, బోయిన కొండయ్య, దేవరాజు, చోడ రాజశేఖర్‌రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, రంగారెడ్డి, చలమారెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్‌రెడ్డి, హెచ్ఎంపాడు మండల నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, ఈర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారపేట, డిశంబర్ 17)**

మండల విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన జాతీయ పెన్షనర్స్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 70 మంది హాజరై ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన వెంకటరామయ్య, జిల్లాకార్యవర్గసభ్యులు సుబ్బారావు, ట్రెజరర్ మదవక్రిష్ణారావు, సభ్యులు కాల్వశ్రీనివాశులు పాల్గొని పెన్షన్ ఉద్యోగులకు ఏ విధంగా సంక్రమించిందో సవివరంగా తెలిపారు. అనంతరం 1960లో జన్మించిన వారికి, కార్యక్రమానికి సహకరించిన దాతలు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, బాలజోజి, వెంకటరామయ్య, సుబ్బారావు, నెమిలయ్య, జోసఫ్ తదితరులకు 80 సంవత్సరాలు నిండిన రాధామోహన్, వీరయ్యని సన్మానించారు. అనంతరం హాజరైన సభ్యులకు బరువు, బీపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. విందు భోజనం తదుపరి హాజరైన సభ్యులకు బహుమతులు అందజేసారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది.

## విద్యుత్ స్తంభాల కొరత పై ఎమ్మెల్యే ఉగ్ర దృష్టికి తీసుకెళ్లిన టిడిపి నాయకులు మెంట నరసింహారావు,ఉప్పలపాటి హరిబాబు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 17)**

కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి స్థానిక పామూరు పట్టణంలోని ఆకుల వీధిలోని విద్యుత్ స్తంభాలు పడిపోయే విధంగా ఉన్నాయని ఆయన తెలియజేయగా, సానుకూలంగా స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాలు మార్చాలనీ విద్యుత్ శాఖ ఏఈ జిలానీకి చెప్పారు. వారు మంగళవారం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ కాలేషా, టిడిపి నాయకులు బండ్ల నారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు అర్హుల చేత దరఖాస్తు చేయిద్దాం

### వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు సూచించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 17)**

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 4, 5వ డివిజన్ పరిధిలోని మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ రివిట్మెంట్ వాల్ , మైపాడు రోడ్డు మధ్యగల స్థలములో గత వై సి పి ప్రభుత్వ హయాములో కెనాల్ రివిట్మెంట్ పనులను కోట్ల రూపాయలతో చేపట్టి ఆ ప్రాంతంలో 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు, లైటింగ్ సిస్టం, పనులు పూర్తి చేయడం జరిగింది. కెనాల్ పక్కన వాకింగ్ ట్రాక్, బ్యూటిఫికేషన్ అభివృద్ధి చేయడం కోసం పనులు చేపట్టడం జరిగింది. ఇటీవల వచ్చిన కూటమి ప్రభుత్వంలో మంత్రి నారాయణ ఆ ప్రాంతంలో షాపులు ఏర్పాటుకు ప్రతిపాదనలు తీసుకువచ్చారు. అందులో వారి తాలుకు మనుషులకు ఇప్పించుటకు వారు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ఈ విషయములో మన పార్టీ తరుపున అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగినది. తద్వారా వారు ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి అందరు దరఖాస్తు చేసుకోమని చెప్పారు. ఇందులో రేపు అనగా తేది: 18.12.2024 సాయంత్రంతో దరఖాస్తు స్వీకరణ సమయము ముగుస్తుంది. షాపులను లాటరీ పద్దతిలో కేటాయింపులు జరుగుతాయని తెలిపారు.ఇదంతా మన గవర్నమెంట్‌లో జరిగిన అభివృద్ధి. ఇందులో మనకు అందుబాటులో అర్హుల చేత దరఖాస్తు చేయిద్దాము. డ్రా తీసేటప్పుడు పారదర్శకంగా చేయమని తరువాత వత్తిడి చేద్దాం. ఇందుకు సంబందించిన దరఖాస్తు ఫారం ను ఈ క్రింద పీడీఎఫ్ ఫార్మెట్‌లో జతపరచడం జరిగినది. ఆసక్తిగలవారు వారు దరఖాస్తులు డౌన్ లోడ్ చేసుకొని దరఖాస్తు చేయించ గలరు. దరఖాస్తు ఫారం తో పాటు జత చేయవలసినవి: రైస్ కార్డు, ఆదార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటోలు-3, బ్యాంకు ఖాతా పుస్తకము మొదటి పేజి జెరాక్స్, మీ పరిధిలోని ఆసక్తి అర్హత కలిగిన వారిచేత షాపుల కేటాయింపుకు దరఖాస్తు చేయించవలసిందిగా కోరారు. ఈ షాపులకు దరఖాస్తు చేసుకున్న వారికి అవసరమైన వెండర్ లైసెన్స్ పొందుటకు అగు ఫీజును మన కార్యాలయం నుంచి చెల్లిస్తారన్నారు.

## ప్రైవేట్ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులు తనిఖీ

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిశంబర్ 17)**

కందుకూరు టౌన్ పరిధిలోని అన్ని ప్రైవేటు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో వ్యవసాయ కమిషనరు ,డైరెక్టర్ కార్యాలయం గుంటూరు నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు పి శ్రీధర్‌రెడ్డి, సాంకేతిక వ్యవసాయాధికారి కె సుకుమార్ కందుకూరు పట్టణంలోని అన్ని ప్రైవేట్ ఎరువుల,విత్తనాలు, ,పురుగుమందుల షాపులను తనిఖీ చేసి ప్రైవేటు డీలర్లు అందరూ షాపుల ముందు డీలర్ షాపు పేరు, లైసెన్సు నంబర్, అడ్రస్ బోర్డు చూపించాలని,తప్పనిసరిగా మీ య్నొక్క లైసెన్సులో ఎరువులను సరఫరా చేసే కంపెనీల ఉత్పత్తులను ఫారం ఓ ద్వారా పొందుపరచుకోవాలని ,ఎరువులు ఎం ఆర్ పి రేట్లకు మాత్రమే విక్రయించాలని,రైతుకు రశీదు ఇవ్వాలని, నోటీసు బోర్డు లో అమ్మకపు రెట్లు, నిల్వ చూపించాలని , బిల్ బుక్ లో రైతు సంతకం, డీలర్లు సంతకం వుండాలని, పాస్ పుస్తకంలో రైతు విస్తీర్ణం బట్టి, బయోమెట్రిక్ ఆధారంగా వేలిముద్ర వేసుకొని ఎరువులను పంపిణీ చేయాలని తెలియజేసారు, లేనిచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తదుపరి ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా నిల్వ ఉన్న ఎరువులు , భౌతికంగా నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. పురుగుమందుల క్రయ విక్రయాలు ఏరోజుకు ఆరోజు రిజిష్టర్ నందు నమోదు చేసుకోవాలని, రైతుకు రశీదు ఇవ్వాలని సూచించారు.విత్తనాలనుఅధీకృత లైసెన్సు పొందిన కంపనీ నుండి కొనుగోలు చేసి, మొలక శాతం కట్టి,రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని సూచించారు. రైతులు పైన తెలియజేసిన వివరాల ప్రకారం రైతులు గమనించి రాత పూర్వకంగా మీ మండల వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేసి,తగు సూచనలు సలహాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి వి రాము తెలిపారు.







# జిల్లా అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాల్సిందే

### జిల్లా అన్ని రంగాల్లోనూ వెనుకబడింది
### వెనకబడిన జిల్లాగా కేంద్రం గుర్తించినా నిధులు కేటాయింపులు లేవు.
### సిపిఎం జిల్లా మహాసభలలో ఆమోదించిన తీర్మానాల అమలుకు పోరాటాలు చేస్తాం
### విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)**

వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయం అయిన సుందరయ్య భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సిపిఎం 14వ జిల్లా మహాసభలలో ఆమోదించిన తీర్మానాలను సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు వెల్లడించారు. అంతకుముందు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ సిపిఎం జిల్లా మహాసభలో ఎన్నికైన నూతనజిల్లా కార్యదర్శి ఎస్కె మాబు ను పరిచయం చేశారు. విలేకరుల సమావేశంలో మాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అన్ని రంగాలలోనూ వెనకబడిందన్నారు. వర్షపాతంతక్కువగా ఉందన్నారు. నిత్యం కరువు నెలకొని ఉంటుందన్నారు వెనకబడిన జిల్లాను అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష పాలకులలో ఉండటం లేదన్నారు జిల్లాను వెనకబడిన జిల్లాగా గుర్తించాలని సిపిఎం నేతృత్వంలో అనేక పోరాటాలు నిర్వహిం చామని తెలిపారు. ఈ పోరాటాలలో 50 మంది సిపిఎం నేతలు జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేశారు. జడ్పీ లో పోరాటం చేసి తీర్మానం చేయించా మన్నారు. అసెంబ్లీలో చర్చకోసం పోరాటం చేసామన్నారు. జిల్లావ్యాప్తంగా పాదయాత్ర కూడా నిర్వ హించామని తెలిపారు ఈ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెరిగి జిల్లాను వెనకబడిన జిల్లాగా గుర్తించారన్నారు. వెనకబడిన జిల్లాగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు 50 కోట్లు కూడా ఈ జిల్లాకు కేటాయించడం లేదని విమర్శించారు. జిల్లాకు పదివేల కోట్లు కేటాయించితేనే అభివృద్ధి చెందుతుందన్నారు.నీ టి ప్రాజెక్టులు పూర్తిచేస్తే వ్యవసాయం అభివృద్ధి అవుతుందన్నారు. జిల్లాకికొత్త పరిశ్రమలను తీసుకు రావాలన్నార రైల్వే లైనులు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా జిల్లా అభివృద్ధి చెందిందన్నారు. పదివేల కోట్ల నిధులు కోసం ప్రజల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని మహాసభ తీర్మానం చేసినట్లు తెలిపారు. జిల్లాకు ముఖ్యమైన ప్రాజెక్ట్ అయిన వెలుగొండ ప్రాజెక్టు ప్రభుత్వాలు మారిన పూర్తి కావడం లేదని విమర్శించారు. ఇప్పటివరకు 6000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఇది సరిపోదు అన్నారు ప్రాజెక్ట్ పూర్తి కోసం తక్షణం నాలుగు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఆర్ఆర్ ప్యాకేజీ కూడా తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 1500 కోట్లు కేటాయించి వెలిగొండ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని కోరారు. సత్వరం ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేయాలని మహాసభ తీర్మానం చేసినట్లు తెలిపారు ట్రూ అఫ్ చార్జీలు పేరుతో గత ప్రభుత్వం గానీ ప్రస్తుత ప్రభుత్వం గానీ ప్రజలపై 15 వేల కోట్లు రూపాయలు విద్యుత్ చార్జీల భారం మోపారని విమర్శించారు. సర్దుబాటు పేరుతోటి మరో 9500 వేల కోట్లు ప్రజలపై భారాలు వేయడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. విద్యుత్తు ప్రైవేటు కంపెనీలకు అప్పగిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు ప్రజల భాగస్వామ్యం తోటి పోరాటాలు నిర్వహించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ డి హనీఫ్ మాట్లాడుతూ చీమకుర్తి లో జరిగిన సిపిఎం 14 మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చించి ఆ సమస్యలకపరిష్కారం కోసం ఒక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాల నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడికి తీసుకొస్తామని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభించి 30 సంవత్సరాలు అయినా కూడా నేటికీ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు అన్నారు. ఇప్పటివరకు ప్రాజెక్టు కు ఖర్చుపెట్టిన నిధులు కూడా వృర్థమయ్యే పరిస్థితి ఉందన్నారు రాబోయే బడ్జెట్లో లక్షణం 2000 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరగబోయే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూ నాటి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం వైసీపీ నుండి టిడిపి కూటమికి మారిందన్నారు ప్రభుత్వాలు మారినా ప్రయాసమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శించారు సిపిఎం ఈ జిల్లాలో ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారం కోసం నిత్యం పోరాడుతూనే ఉంటుందన్నారు.




ప్రజా సమస్యలను చర్చించే వేదికగా జిల్లా పరిషత్ ఉండాల్సి ఉందన్నారు కానీ జిల్లా పరిషత్ ను పాలకులు నిర్వీర్యం చేశారన్నారు మండల పరిషత్తులు కూడా నిర్వీర్యం అయ్యాయన్నారు. పంచాయతీలకు నిధులు లేవన్నారు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యల తోటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు వారి సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పోరాటాలునిర్వహిస్తామని ఈ పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి2047 విజన్ పేరుతో ఒక వ్యూహం ప్రకటించిందిఅన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ఆరోజున జిల్లా అభివృద్ధి కోసం తొమ్మిది పథకాలను ప్రకటించింది అన్నారు. దొనకొండ విమానాశ్రయము, ఒంగోలు స్మార్ట్ సిటీ, చీమకుర్తి మైనింగ్ యూనివర్సిటీ, వెలుగొండ పూర్తి చేయడం వంటి పథకాలను ప్రకటించారు కానీ ఏ ఒక్కటి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కొత్త కొత్త పథకాలు ప్రకటించిందని విమర్శించారు జిల్లా అభివృద్ధి కోసం నిర్దిష్టంగా ఇప్పటివరకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంకెలు గారడి చేయటం కొత్త కొత్త పదాలతోటి ప్రజలను మభ్యపెట్టి మాయ చేయడం తప్ప జిల్లా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. నిర్దిష్ట ప్రణాళిక లేకుండా జిల్లాను అభివృద్ధి చేస్తామని చెప్పడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు రాబోయే కాలంలో ప్రజాసమస్యలపై అన్ని పక్షాలను కలుపుకొని పోరాటం చేయాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు ఉన్నారు.

## వాటర్ డిస్ట్రిబ్యూటరీ సభ్యులకు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, డిశంబర్ 17)**

త్రిపురాంతకం మండల వాటర్ డిస్ట్రిబ్యూటర్ (డీసీ) అధ్యక్షులు దేవినేని చలమయ్య, ఉపాధ్యక్షులుగా పి గురువారెడ్డి ఎన్నికైన సందర్భంగా వారు మంగళవారం వైపాలెం నియోజకవర్గ ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు నూతన కమిటీ సభ్యులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్ల రాజు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

### పాల్గొన్న నగర మేయర్ గంగాడ సుజాత, నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)**

32వ డివిజన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పాల్గొని డివిజన్లోని సమస్యలను, అలాగే డివిజన్‌లో చేయవలసిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు వాళ్లతో పాటు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకులు, 32వ డివిజన్ ప్రెసిడెంట్ అరిగ శంకరరావు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

## నందనవనంలో రెవెన్యూ సదస్సు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 17)**

మండలంలోని నందనవనం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 40 అర్జీలు వచ్చాయి. ఆన్లైన్ కొరకు 28, నివేశ స్థలం కొరకు 1, డిస్ప్యూట్ రిజిస్టర్ నుంచి తొలగించుటకు 2, తమ పొలం వేరే వారు ఆన్లైన్ చేయించుకున్నవి ,తొలగించి తమ పేరు మీద ఆన్లైన్ చేయుటకు 7, పోస్టింగ్ కొరకు 2 వెరసి 40 అర్జీలు వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి బెంజిమెన, కాశయ్య గ్రామ సర్వే అధికారి పులి బ్రహ్మం, దేవాదాయశాఖ ఈవో రాయల్ల శంకర్, మండల తెలుగుదేశం అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గాయం రామిరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, నందనవనం, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, నీటి సంఘం అధ్యక్షులు పెన్నా గురవయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 17)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి 51వ జన్మదిన వేడుకలు మంగళవారం పట్నంలోని గడియారం స్తంభం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా సూచన మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనా మాట్లాడుతూ షర్మిలారెడ్డి పిసిసి అధ్యక్షులు అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలం పుంజుకుందని రాష్ట్రం వైసీపీ టీడీపీ జనసేన పార్టీలు మూడు మోడీ తొత్తులని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ షర్మిలమ్మ నాయకత్వంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, అబ్దుల్ కపూర్, సయ్యద్ సమీమాన్, సయ్యద్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి దరఖాస్తుకు జవాబుదారీతనం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 17)**

ప్రభుత్వం ఎంతో కీలకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుకు అధికారులు జవాబుదారీతనంగా ఉంటారని డిప్యూటీ తహసీల్దారు ఖలీల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బద్వీడు పంచాయతీలోని పెగలపాడుకు సంబంధించిన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 9 దరఖాస్తులు వచ్చాయని, అందులో ఎక్కువగా భూ సమస్యలే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ గోపి. మండల సర్వేయరు గోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు కొండ గురవయ్య, సుబ్బయ్య, వీఆర్వో రవితేజ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సంధ్య హ్యాచరీలో మృతులైన శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకోవాలి

### రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 17)**



మండలంలోని కరేడు గ్రామ పంచాయతీలోని సంధ్య హ్యాచరీ నందు ఎలక్ట్రిషన్ పనిచేస్తున్న శ్రీకాకుళానికి చెందినటువంటి కొంపల శ్రీనివాసరావు అనే వ్యక్తి సంధ్య హ్యచరీలో పని చేసి ఉండగా నీటి సరఫరా కోసం సముద్రం ఒడ్డునున్న షెడ్డు వద్దకు మోటార్స్ స్విచ్ఆన్ చేయడానికి వెళ్ళినాడు. వెళ్లిన వ్యక్తి ఎంతసేపటికి రాపోయేసరికి హ్యాచరీ సిబ్బంది వెళ్లి చూడగా కరెంటు షాక్ తగిలి చనిపోయాడని గమనించారు. వెంటనే హ్యాచరీస్ సిబ్బంది ఉలవపాడు గవర్నమెంట్ హాస్పిటలకు తరలించారు. వైద్యులు శ్రీనివాసరావు మృతి చెందాడని నిర్ధారించారు. చనిపోయిన మృతుడు శ్రీనివాసరావు శ్రీకాకుళం నుంచి భార్య, బిడ్డల్ని వదిలేసి కుటుంబ పోషణ కోసం ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ అకస్మాత్తుగా ప్రమాదానికి గురై చనిపోయిన శ్రీనివాసరావుకి వారి కుటుంబానికి సంధ్య హాచరిస్ యాజమాన్యం 10 లక్షలు ప్రకటించాలని, అనాథలైన వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సంధ్య హ్యాచరీలో ప్రమాదం ఎందుకు జరిగిందో విచారణ చేసి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ డిమాండ్ చేశారు.

## బీటీఏ నాయకులు దార్ల నరసింహంకు ఐఎఫ్‌టియు విప్లవ జోహార్లు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 17)**



కందుకూరు మున్సిపాలిటీలో శ్రీనగర్ కాలనీ నివాసి, ప్రకాశం- నెల్లూరు జిల్లాల పిడిఎస్‌యు మాజీ నాయకుడు, ప్రస్తుతం బి టి ఏ నాయకులు కామ్రేడ్ దార్ల నరసింహం మంగళవారం చెన్నైలో విజయ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కామ్రేడ్ దార్ల నరసింహకు ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శనగలో ఎండు తెగులు నివారణకు పంట మార్పిడి అవలంభించాలి

### ఏవో వెంకటేష్

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిశంబర్ 17)**

మండల కేంద్రమైనా మద్రిపూడి గ్రామంలో వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రబీ సీజన్ లో వేసుకున్న పంటలన్నీ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. అనంతరం శనగ పంట క్షేత్ర పర్యటన చేసి శనగలో ఎండు తెగులు గమనించారు. దీని నివారణకు విత్తనం విత్తేముందు ట్రికోడేర్మ తో విత్తన శుద్ధి చేసుకోవాలని, జొన్న లేదా ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యానవన అధికారిని సంధ్య మాట్లాడుతూ క్షేత్ర పర్యటన లో భాగంగా మిరపలో రసంపీల్చే పురుగు అయిన నల్లి మరియు కొమ్మ ఎండు తెగులు ఎక్కువగా ఉండటం గమనించడం జరిగిందని, ఈ నల్లి వలన ఆకులు ముదురాకు పచ్చ రంగుకి మారి క్రిందకు ముడుచుకొని ఉంటాయని, చెట్టు పెరుగుదల గిడసబారుతుందని, క్రిందిముడత తో పాటు ఆకులు మరియు ఆకు కాడలు సాగడం ఈ పురుగు ఆశించిన మొక్కల ముఖ్య లక్షణం. క్రింది ముడత నివారణకు ప్రొపర్గైట్ (ఓమైట్) 2 మి. లీ లేదా అబామెక్టిన్ (ఆబాసిన్ )1.5 మి. లీ ను ఒక లీటరు నీటికి కలుపుకొని వారం వ్యవధిలో రెండు నుంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే కొమ్మ ఎండు తెగులు ఎక్కువగా ఉన్నప్పుడు మొదట తెగులు ఉన్న కొమ్మలు అన్నిటిని తీసి కాల్చి వెయ్యాలి. తరువాత టెబ్యుకొనజోల్ (నేటివో )1మి. లీ లేదా ఆజోక్సిస్ట్రోబిన్ ( క్యాప్రియో టాప్ )1 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ మణికంఠ, ఉద్యానవన విస్తరణ అధికారిని ధనలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు.





# డ్రోన్ కెమెరాలతో మెరుగైన పోలీసు సేవలే ధ్యేయం

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## సామాజిక బాధ్యత, స్ఫూర్తితో పోలీస్ శాఖకు హై టెక్ డ్రోన్‌ను బహూకరించిన కందుల ఓబుల్‌రెడ్డి హాస్పిటల్ ఛైర్మన్ కందుల గౌతమ్ నాగిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 17)**

మార్కాపురం సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ,ఇతర పోలీసింగ్ అవసరాలకు మార్కాపురంలోని కందుల ఓబుల్‌రెడ్డి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఎయిర్3ఎస్ డ్రోన్‌ను అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, స్ఫూర్తితో డ్రోన్‌ను బహుకరించటం అభినందనీయమని హాస్పిటల్ చైర్మన్‌కు జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్స్ ద్వారా లా , ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, కీలకమైన







కేసుల్లో క్రైమ్ సీన్ మానిటరింగ్ ద్వారా నేర దృశ్యాలు సాక్షాల సేకరణకు, వివిధ బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, క్లౌడ్ పెట్రోలింగ్ ద్వారా సెన్సిటివ్, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, వరదలు, భూకంపాలు వంటి విపత్తు సమయంలో రెస్క్యూ , సహాయక చర్యలు, సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టుటకు, తప్పిపోయిన వ్యక్తులు, అనుమానితులను గుర్తించడం వంటి టార్గెట్ ట్రాకింగ్ కు, తీర ప్రాంత గస్తీకి, హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, బహిరంగ, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యపానం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై రియల్ టైం నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, ఐటీ కోర్ ఇన్స్‌పెక్టర్ వి సూర్యనారాయణ, మార్కాపురం సర్కిల్ ఎస్ఐలు ఉన్నారు.



# రైతు బజారు ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 17)**

రైతులు సరసమైన దరలకు నిత్యవసర వస్తువులైన కూరగాయలు ప్రజలకు అందబాటులో ఉండేందుకే ఈ రైతుబజారు కేద్రాన్ని ప్రారంబించడం జరిగిందని యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. జిల్లాలో ఇటువంటి మంచి అధికారులైన జాయింట్ కలెక్టర్ ,సబ్ కలెక్టర్లుగా ఈ అధికారులు మన జిల్లాలో ఉండటం మన అందరి అదృష్టమని ఆయన కొనియాడారు. యర్రగొండపాలెం పట్టణంలో కోటి 30 లక్షలతో గత ప్రభుత్వంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టరు గోపాలకృష్ణ మాట్లాడుతూ పండించిన కూరగాయలు ఆకు కూరలను నయ పైస ఖర్చులేకుండగా ఎలాంటి అద్దె చెల్లించకుండ ప్రారంబించిన రైతుబజారులో అమ్ముకోవాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా సబ్ కలెక్టరు త్రివినాగ్ మాట్లాడుతూ రైతుబజారు అనేది రైతులకు ఒక వరం లాంటిదని అన్నారు. రైతుబజారు యర్రగొండపాలెంలో నెలకొల్పడం ఆనందదయకమని ఆయన అన్నారు ఈ కార్యాక్రమంలో రైతులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెకూరి సుబ్బయ్య, మండల యూనిట్ ఇంచార్జ్ కంచర్ల సత్యానారయణగౌడ్, మురారిపల్లె నీటిసంఘం అధ్యక్షులు బాశం లక్ష్మీరెడ్డి, రాష్ట్ర యస్సీ నాయకులు చేదూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.











# రైతుల సంక్షేమమే లక్ష్యంగా డిసి కమిటీలు పనిచేయాలి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## నాలుగు డిసి కమిటీ సంఘాలకు మంత్రి గొట్టిపాటి శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిశంబర్ 17)**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కీలకమైన జలవనరులశాఖ రైతులకు దూరమైంది. పనుల గుర్తింపు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు.అద్దంకి నియోజకవర్గంలోని నాలుగు డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు మంగళవారం ఎన్నిక జరుగగా జె.పంగులూరు మండల డి.సి ఛైర్మన్ గా కుక్కపల్లి ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా ధూళిపాళ్ల వీరాస్వామి,అద్దంకి డి.సి ఛైర్మన్‌గా బండారుపల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గా పేరయ్య ,సంతమాగులూరు డి.సి ఛైర్మన్ గా కామాను శ్రీనివాసరావు వైస్ చైర్మన్‌గా వల్లెం నరసింహ, కొమ్మాలపాడు డి.సి ఛైర్మన్ గా కంచెటి యలమంద, వైస్ చైర్మన్ గా కక్కెర సుబ్బారావు'లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు. కీలకమైన జలవనరులశాఖ గత ప్రభుత్వ హయాంలో రైతులకు దూరమైందని పనుల గుర్తింపు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. సాగునీటి సంఘాల పునర్జీవంతో రైతుల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టవచ్చని పేర్కొన్నారు. సాగుదారులకు దన్నుగా డి.సి కమిటీలు పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేసే డీసీలు కాల్వకట్టల రక్షణ, బలోపేతం ద్వారా గత ఐదేళ్లుగా పూడిపోయిన పంట కాల్వలు పూడికతీత పనులు చేపట్టి సాగునీరు చివరి భూములకు చేరే విధంగా కార్యాచరణ అమలు చేయాలన్నారు,భారీ వర్షాలు, వరదల సమయంలో కాల్వ కట్టలకు గండి పడకుండా పర్యవేక్షించడం ద్వారా పంట నష్టాన్ని చాలా వరకు తగ్గించవచ్చునని కల్వర్టుల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం చేపట్టడంలో డిసి కృషి ఎంతైనా ఉంటుందని కొత్తగా ఎన్నికైన సాగునీటి సంఘం డి.సి కమిటీలు రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.







# మిరప, కంది పంటలను సందర్శించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 17)**

మంగళవారం మండలంలోని గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గోగులదిన్నె గ్రామంలో మిరప పంటను, రాయవరం గ్రామంలో కంది పంటను రైతులతో కలిసి సందర్శించడం జరిగింది. మిరపలో వచ్చే తెగుళ్లు, పురుగుల గురించి వాటి నివారణ గురించి, కందిలో మారుకా మచ్చుల పురుగు దాని నివారణ గురించి తెలియజేసారు. తదుపరి గోగులదిన్నె, రాయవరం గ్రామాల యందు గ్రామసభ నిర్వహించి రబీలో సాగుచేసిన పంటలను ఈ-పంట లో నమోదు చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగులదిన్నె, రాయవరం వీ.ఏ.ఏ లు శివకుమార్, వెంకటేశ్వర్లు మరియు ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

# స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత

## తహసిల్దార్ చనుమాల ఉష







**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 17)**

స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ సమకూర్చిన పెదఇర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని తహసీల్దార్ ఛనుమాల ఉష అన్నారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుభాన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చనుమాల ఉష మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకి, స్వయంకృ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు పై అవగాహన కల్పించడం, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ని అభినందించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపిరెడ్డి మల్లికార్జున, పోలు కొండారెడ్డి, గోదా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లురెడ్డి మృతి చాలా బాధాకరం

## మాజీ సింగల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 17)**



సిఎస్ పురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు పాలకొల్లు వెంకటేశ్వర్లురెడ్డి మృతి చాలా బాధాకరమని మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి అన్నారు. వెంకటేశ్వర్లురెడ్డి సోమవారం గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోయళ్ళ నారాయణ రెడ్డి మంగళవారం వెంకటేశ్వర్లు రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని సభ్యులు పరామర్శించి సంతాపం తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com